ప్రజా సేవకుడు పుట్టకు పట్టం కట్టాలి

మంథని రూరల్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామగిరి : బేగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని : గంగాపురిలో పుట్ట శైలజకు పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న ప్రజలు

మంథని, నవంబర్ 17: ప్రజా సేవకుడు పుట్ట మధూకర్‌కు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున పట్టణంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగో వార్డులోని లైన్‌గడ్డ, వ్యవసాయ మార్కెట్ ఏరియా, పాత పెట్రోల్ పంపు చౌరస్తా, గంగాపురి ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ప్రభుత్వ పథకాలతో పాటు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు ఆరెపల్లి కుమార్, కుర్ర లింగయ్య, వీకే. రవి, పుట్ట పద్మ, నక్క నాగేంద్ర శంకర్, బత్తుల సత్యనారాయణ, విజయలక్ష్మి, కొట్టే పద్మ, మేడగోని రాజమౌళి గౌడ్ తదితరులున్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన

పుట్ట శైలజ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ప్రచారానికి ఆయా వార్డుల్లోని ప్రజలు తాము సైతం మీ వెంటే అంటూ స్వచ్ఛందంగా ముందుకు సాగుతున్నారు. గంగాపురిలో ప్రచారానికి వచ్చిన శైలజకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. నాగలిని బహుకరించి సన్మానించారు. గంగాపురిలో పరదల తయారీ షాపులో ఆమె మిషన్‌పై పరదాలు కుట్టారు.

పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించండి

మంథని రూరల్, నవంబర్ 17: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించాలని పార్టీ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ కోరారు. మండలంలోని దంతాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎరుకల గణేష్, నల్లి సతీష్, జోగుల వినోద్, ఎరుకల రాజవర్ధన్, ఎరుకల మధునయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

రామగిరి, నవంబర్ 17 : మండలంలోని బేగంపేట, సెంటినరీకాలనీలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్, టీబీజీకేఎస్, మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర రాజేందర్, శంకర్ గౌడ్, వినయ్‌సాగర్ గౌడ్, ఉదారి సదానందం ముదిరాజ్, కొట్టె ప్రభాకర్, బందారపు రాజు, కోండ్ర సంజీవ్, బుగ్గ కోమురయ్య, పిడుగు సతీశ్ యాదవ్, అంకతి శంకర్, గోవిందుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, నవంబర్ 17 : మండలంలోని పారుపల్లిలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు.

రేపు సెంటినరీకాలనీకి ఎమ్మెల్సీ కవిత రాక

సెంటినరీకాలనీలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ

రామగిరి, నవంబర్ 17: ఈనెల 19న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రామగిరి మండలం సెంటినరీకాలనీకి రానున్నారు. ఈమేరకు స్థానిక వాణి సెకండరీ పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ శుక్రవారం పరిశీలించారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారదకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పల్లె ప్రతిమ, అల్లం పద్మ, ధర్మల రాజ సంపత్, నాయకులు జక్కుల దామోదర్, అల్లంకి రామారావు, సంపత్ రెడ్డి, భాస్కర్, ప్రశాంత్ రావు, దేవ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, వేముల రవిశంకర్, సందవేన కుమార్, రెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

మంథని, నవంబర్ 17: నాగుల చవితి వేడుకలను మహిళలు, ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని బోయినిపేటలోని శ్రీ నాగయ్య ఆలయాలను మహిళలు, భక్తులు పెద్ద ఎత్తుకొని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లోని పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల సందడి కొనసాగింది.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

మహదేవపూర్, నవంబర్ 17 :బీఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంది.మంథని పట్టణంలోని రాజగృహలో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో ఎడపల్లి గ్రామ సర్పంచ్ చిన్న మల్లయ్య ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సొన్నారి రాజ్ కుమార్ ఆద్వర్యంలో గ్రామానికి చెందిన బీజేవైఎం మండల ఉపాధ్యాక్షుడు సోన్నారీ శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి చేకుర్తి శేఖర్ ,కార్యకర్తలు పూతల రాజేశ్, కుమ్మరి రామ కృష్ణ, కస్తూరి రాజబాపు తో పాటు సుమారు 15 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరినట్లు వారు ప్రకటించారు.రానున్న ఎన్నికల్లో పుట్ట మదన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెమునూరి జక్కయ్య,ఉప సర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్ ,బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇప్పలపల్లి నుంచి..

మల్హార్ : మండలంలో ఇప్పలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యం లో బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామశాఖ అధ్యక్షుడు కొడారి మల్లేశ్, హమాలీ సంఘం అధ్యక్షుడు పోచంపల్లి పెద్ద మల్లయ్య, నాయకులు గొరిశెట్టి నవీన్, ఎలవేని చింటు, కొత్తగొర్ల మహేశ్, కొడారి ఓంకార్, కావటి కుమార్ (బాపు), వివిధ సంఘాల నాయకులు చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కొడారి బాపు యాదవ్, బండ రాజు, తొట్ల రమేశ్, చల్ల లచ్చయ్య, ఇప్పలపల్లి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

లతీష్ (ఫైల్ ఫోటో)

కాటారం, నవంబర్ 17 : మండలంలోని దంతలపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రతాపగిరి గ్రామానికి చెందిన బందెల లతీష్ (23) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మృతుడు మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. శుక్రవారం కళాశాలకు వెళ్లిన ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో కాటారం–ప్రతాపగిరి రహదారిపై దంతలపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. తలకు తీవ్రగాయాలై రక్తస్రావమైంది. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స కోసం భూపాలపల్లికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి బుచ్చిమల్లు రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఈవీఎంల వినియోగంపై శిక్షణ

మాట్లాడుతున్న ఆర్వో హనుమానాయక్

రామగిరి, నవంబర్ 17: ఈవీఎంల పనితీరును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. మండలంలోని సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మంథని అసెంబ్లీ నియోజక వర్గంలోని సెక్టోరల్ అధికారులు, ఇతర అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ సీయూ, బీయూ, వీవీ ప్యాట్లను రెండో దశ ర్యాండమైజేషన్ తర్వాత ఓటింగ్ ప్రక్రియను ఏ విధంగా చేపట్టాలి, బ్యాలెట్ పేపర్ సెట్టింగ్, అడ్రస్ టాగ్స్, సీలింగ్ చేసేందుకు బీయూ, సీయూ, వీవీ ప్యాట్‌లను కనెక్టింగ్ చేసి పరీక్షించే విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు , తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.